సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,21 మే 2024


# బీచ్‌లో అలల ఉధృతికి కొట్టుకుపోయిన యువకుడు

**మొగల్తూరు,మేజర్‌న్యూస్ :** మండలంలోని పేరుపాలెం బీచ్‌లో సోమవారం పర్యాటకుడికి పెను ప్రమాదం తప్పింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పెనుగొండ గ్రామానికి చెందిన 10మంది యువకులు నరసాపురం పట్టణంలో క్యాటరింగ్ పని నిమిత్తం వచ్చారు. అక్కడ పనులు ముగించుకుని అనంతరం పేరుపాలెం బీచ్‌కు వెళ్లారు. పలువురు సముద్ర స్నానానికి దిగారు. ప్రమాదవశాత్తు అలల ఉధృతికి దొంగ గౌతమ్ లోపలికి కొట్టుకు వెళ్ళిపోయాడు. అతనిని స్నేహితులు రక్షించి ఒడ్డుకు తీసుకువచ్చారు. చికిత్స నిమిత్తం 108 అత్యవసర వాహనంలో నరసాపురం లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గౌతం ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు.



# ఇసుక,అక్రమ మైనింగ్ చేసే వారిపై
# క్రిమినల్ కేసులు

- జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ హెచ్చరిక
- ఇసుక,రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలు, సిబ్బందితో నిఘా
- కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో విస్తృత తనిఖీలు





**వేలేరుపాడు/కుక్కునూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లాలో ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ వే.ప్రసన్న వెంకటేష్ హెచ్చరించారు. విలీన మండలాలైన వేలేరుపాడు మండలం రుద్రంకోట1,2 రీచ్‌లు,కుక్కునూరు మండలంలోని దాచారం,వంజరం, ఇబ్రహీంపేట ఇసుక రీచ్‌లను జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో అనుమతి ఉన్న ఇసుక రీచ్ లలోనే ఇసుక మైనింగ్ చేయాలనీ, అనుమతిలేని ఇసుక రీచ్ లలో త్రవ్వకాలు నేరమన్నారు, ఇసుకని అక్రమ మైనింగ్,రవాణా చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని షెడ్యూల్ ఏరియాలలోని కుక్కునూరు,వేలేరుపాడు మండలాల్లోని రుద్రంకోట 1,2 రీచ్ లు,దాచారం,వంజరం,ఇబ్రహీం పేట ఇసుక రీచ్‌ల వద్ద ఇసుక అక్రమ మైనింగ్,రవాణా నిరోధించేందుకు సిసి టీవీలు ఏర్పాటు చేసి,సిబ్బందితో నిరంతరం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఎక్కడా అక్రమ మైనింగ్ రవాణా జరగకుండా ప్రత్యేకంగా నిఘా పెట్టాలని,ఇసుక అక్రమ మైనింగ్ చేసే వాహనాలను సీజ్ చేయడంతో పాటు సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పోలీసు,గనులు,సెబ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా రుద్రంకోట,ఇబ్రహీం పేట ఇసుక రీచ్‌ల వద్ద అక్కడ స్థానిక ప్రజలను ఇసుక అక్రమ మైనింగ్, రవాణాపై వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని షెడ్యూల్ ప్రాంతాలలో ప్రతీ ఇసుక రీచ్ వద్ద 24 గంటలూ పనిచేసే విధంగా సీసీ కెమెరాలు,సిబ్బందితో నిరంతరం పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని,ఇసుక అక్రమ మైనింగ్,రవాణాకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూర్యతేజ,స్పెషల్ఎన్ఫోర్స్మెంట్ బ్యూరోఅడిషనల్ ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు, జంగారెడ్డి గూడెం ఆర్డీవో కె.అద్దయ్య, జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్,ఆర్ బ్ల్యూఎస్ ఎస్.ఈ సత్య నారాయణ,గనుల శాఖ డిడి బి.రవికుమార్, భూగర్భ జల శాఖ డిడి విజయ్ కుమార్, రెవిన్యూ,పోలీస్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆక్వాకు డీజిల్ ఇబ్బంది పెట్టవద్దు

- ఎమ్మెల్యే డా.నిమ్మల రామానాయుడు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ఆక్వాకు డీజిల్ ఇబ్బంది పెట్టవద్దని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు.సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలోపెట్రోల్ బంకుల్లో వాహనాలకు మాత్రమేపెట్రోలు,డీజిల్‌కొట్టాలనే ప్రభుత్వ నిబంధనలతోఆక్వారైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఎమ్మెల్యే డా.నిమ్మలరామానాయుడు అన్నారు.ఆక్వా చెరువులకు అవసరమైన డీజిల్‌ను కొట్టకపోవడంతో రైతుల ఇబ్బందులపై స్పందించిన ఆయన సోమవారం పాలకొల్లులోని పెట్రోల్ బంక్‌కు వెళ్లి ఆరా తీశారు. జిల్లా కలెక్టర్,పోలీసు శాఖల నుంచి వచ్చిన ఆదేశాలతోనే డీజిల్ను వాహనదారులకు మాత్రమే కొడుతున్నామని బంకు యజమానులు తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్, నరసాపురం డిఎస్పీలతో ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడారు.ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణం మార్పుతో ఆక్వా చెరువులకు ఆక్సిజన్ ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. మరోపక్క తరచూ విద్యుత్ కోతలతో జనరేటర్ వినియోగించుకోవాల్సి వస్తుందన్నారు. అందువల్ల జనరేటర్లకు అవసరమైన డీజిల్ పెట్రోల్ బంకుల్లో కొట్టకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. ఆక్వా చెరువులకు అవసరమైన డీజిల్‌ను పూర్తిస్థాయిలో అందేలాచూడాలనిజిల్లా కలెక్టర్,డీఎస్పీను కోరగా సానుకూలంగా స్పందించారనితెలిపారు.ఆక్వా రైతులకుఎటువంటి నష్టం కలగకుండా చూడాలనిఎమ్మెల్యే రామానాయుడు కోరారు.

# జర్నలిస్టు రంగబాబుని పరామర్శించిన టిడిసి నేత నాయుడు



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** మహా టీవీ జిల్లా రిపోర్టర్ బోడపాటి రంగబాబును తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు సోమవారం పరామర్శించారు. రంగబాబు తండ్రి బోడపాటి వెంకట కృష్ణయ్య నాయుడు (బాబ్జి 78) మృతి చెందారు. వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడు బాబ్జీ సతీమణి బోడపాటి పన్నగవేణి గతంలో మత్స్యపురి గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. ఈయనకు ఇద్దరు కుమారులు (సాంబశివరావు, రంగబాబు) కొవ్వలి నాయుడు వెంట నంద్యాల బాబు, మల్లాడి మూర్తి, బండారు మోహన్ తదితరులు ఉన్నారు.

# విద్యార్ధులకు నీతి కథలు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఉమ్మడిప.గో.జిల్లాగ్రంథాలయ సంస్థ, ఏలూరు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 'వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం'(సమ్మర్ క్యాంప్)లో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు 'రిసోర్సెస్ పర్సన్' డి.శ్రీవల్లి విద్యార్థులందరికీ ముందుగా "సరస్వతి నమస్తుభ్యం' విఘ్నేశ్వర స్వామి గీతం"శుక్లం భరదరం విష్ణుమ్' దేవుని ప్రార్ధన గీతాలతో ప్రారంభించారు. అనంతరం విద్యార్థులచేత 'స్టోరీ టెల్లింగ్' మంచి మంచి నీతి కథలు చదివించి కథల్లోని నీతిని చిన్నారుల చేత వివరించారు.'కిచెన్‌లో ఉండే పప్పు ధాన్యాలపై'చిన్నారులకు అవగాహన కల్పించారు.'మాటల గారడీ - నా పేరులో ఇంకొక పేరు' అనే అంశాలపైసరదాగేమ్స్ ఆడించారు. ఎమ్. కల్యాణి 'రిసోర్సెస్ పర్సన్' విద్యార్థులకు జనరల్ అవేర్నెస్ (జికె) పై క్విజ్ పోటీలు నిర్వహించారు. టి.నళిని 'రిసోర్సెస్ పర్సన్' విద్యార్థులకు దేశ భక్తీ పాటలు, (సారే జహన్ సే అచ్ఛఃరఘుపతి రాఘవ రాజారాం) అన్నమాచార్య కీర్తనలు,దేవుని పాటలపై శిక్షణ కొనసాగించారు.ఈశిక్షణా కార్యక్రమంలను డిప్యూటీ లైబ్రేరియన్ ఎ.నారాయణ రావు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం సిబ్బంది విటి సందీప్ కుమార్,ఎండీ.ఎ.అస్లాం పాషా,విద్యార్థులుఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఏజెన్సీలో పారిశుధ్య పనులు



**కుక్కునూరు.మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని 15 గ్రామ పంచాయతీలలో గత నాలుగు రోజుల నుండి పారిశుధ్య పనులు ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది ప్రతి కాలనీ ప్రతి రోడ్డు శుభ్రపరిచి చెత్తాచెదారం తొలగించి ఆ ప్రాంతంలో బ్లీచింగ్ చల్లడం మంచినీళ్లువాటర్ ట్యాంకులను క్లీన్ చేయించడం డ్రైనేజీల్లో స్ప్రేయింగ్ చేయించడం ఇలా మొదలైన పారిశుధ్య కార్యక్రమాలు అన్నీ రానున్న వర్షాకాల సీజన్‌ని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా ఈ కార్యక్రమాలు చేస్తున్నారు. అందులో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాసరావు సోమవారం మండలంలోని పారిశుధ్య పనులు పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ రానున్న వర్షాకాలందృష్టిలోఉంచుకొని పంచాయతీ కార్యదర్శులుముందుగానే శానిటేషన్ పనులు ప్రారంభించినందుకు సంతోషంగా ఉందని అధికారులు ఎవరూ విధుల్లో నిర్లక్ష్యం వహించకూడదని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని పారిశుధ్య పనులు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మోహన్ రావు ,సతీష్,సురేష్,సిబ్బంది పాల్గొన్నారు.

# ఓఎన్జిసి పైపులైన్లు వెళ్లే గ్రామాలకు న్యాయం

## - రైతులు అభివృద్ధికి సహకరించాలి



**భీమవరం,మేజర్‌న్యూస్:** స్థానిక కలెక్టరేటు వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు సోమవారం సీతారామపురంసౌత్,యర్రంశెట్టి వారి పాలెం ,రుస్తుంబాధగ్రామాల రైతులతో, ఓఎన్జిసి అధికారులతో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సమావేశమై చర్చించి, ఆయా గ్రామాల ప్రజలకు సాధ్యమైనంత మేర న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అందరూ అభివృద్ధికి సహకరించాలని, అవగాహన లేకుండా ప్రాజెక్టును అడ్డుకోవడం సరికాదని జిల్లా కలెక్టర్ హితువు పలికారు. మూడున్నర మీటర్ల వెడల్పు మార్గంలోనే సుమారు 3.20 కిలోమీటర్ల మేర పైపులైన్లను వేయడం జరుగు తుందన్నారు. ఓఎన్జిసి పైప్ లైన్లు వెళ్లే మూడు గ్రామాలకు ఒక్కొక్క గ్రామానికి 15 లక్షల రూపాయలు చొప్పున రూ 45 లక్షలు గ్రామాల అభివృద్ధికి నిధులను ఓఎన్జిసి ద్వారా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పైపులైన్లు వెళ్లే మార్గంలో భూముల క్రయ విక్రయాలకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా చూడటం జరుగుతుందని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు. చివరిగా జిల్లా కలెక్టర్ వారి ప్రతిపాదనలకు స్థానిక గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ, పైప్ లైన్లు వేయడానికి సుముఖత వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా జాయింటు కలెక్టరు సి.వి.ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, ఓఎన్‌జిసి అధికారులు,జిల్లా సర్వే అధికారి కె.జాషువా, మూడు గ్రామాల రైతుల ప్రతినిధులు యర్రంశెట్టి హరికృష్ణ, సీతారాంపురం సర్పంచ్ డి.వెంకట్, రుస్తుంబాద ప్రెసిడెంటు బి రవీంద్ర, వైయస్ పాలెం ఎంపీటీసీ ఎ.చంద్రశేఖరు, కొద్దిమంది రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యప్రభ వాహనంపై స్వామి, అమ్మవార్లు





**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** దేవదేవుని వైశాఖ మాస తిరు కళ్యాణ మహెూత్సవాల్లో భాగంగా మూడవరోజు ముందుగా ఏర్పాటు చేసిన సూర్యప్రభ వాహనంపై స్వామి అమ్మవార్లను ఉంచి అర్చకులు విశేష పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు.అనంతరం దక్షిణ గోపురం వైపుగా గ్రామోత్సవానికి బయలుదేరారు.గజఅశ్వినిలతోగ్రామ పుర వీధులలోగ్రామోత్సవాన్నినిర్వహించారు.భక్తులుగోవింద నామస్మరణలతో స్వామివారిని దర్శించుకుని టెంకాయలను సమర్పించారు. యోగ శ్రీనివాసఅలంకరణలోస్వామివారుఉత్సవాలలోభాగముగా మూడవరోజు స్వామివారు యోగ శ్రీనివాస అలంకరణలో భక్తులకు దర్శనం భాగ్యాన్ని కల్పిచాం.భక్తులుస్వామివారినిదర్శించుకునితీర్థప్రసాదాలు సేకరించారు.

# మల్లయగూడెం ఏ,సి అగ్రహారం,
# ఆముదాల చిలకలో నీటి ఎద్దడి



**చింతలపూడి,మేజర్‌న్యూస్:** చింతలపూడి మండలం మల్లయగూడెం ఏ,సి అగ్రహారం, ఆముదాల చిలక గ్రామాలలో త్రాగటానికి మంచి నీళ్లు లేక నానా అవస్థలుపడుతున్నారు. ఉన్న నీరు ఉప్పగా ఉండటంతో వాడుకోవటానికి,తప్ప త్రాగటానికి ఏ మాత్రం నీరు పనిచేయక పోవటంతో రోజు డబ్బులు ఇచ్చి మంచి నీరు కొనుక్కోవలసిన పరిస్థితి నెలకొంది. ఎంత మంది నాయకులకు అధికారులకు సమస్య చెప్పిన పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాయకులు ఓట్లు అడగటానికి వెళ్ళితే మాకు ఏమి వద్దు తాగటానికి నీళ్లు కావాలి అన్ని అడిగేరు అంటే పరిస్థితి అర్ధం చేసుకోవచ్చు.ఆముదాలచిలక గ్రామస్తులు రోజు ఊరుకి దూరంగా ఉన్న బావి లో నుంచి డబ్బులు పెట్టి మంచి నీరు కొనుక్కోలేని వారు బావిలో నుంచి నీరు తీసుకు వెళు తున్నారు. బావి దూరం అవటం,బావిలో నీరు పాతలానికి వెళ్లటంతో వాటిని తొడలేక మహిళాలునానాఇబ్బందులుపడుతున్నారు. బోరు, మోటార్, కరెంట్ ఇస్తే, స్థలం, షెడ్, వాటర్ ప్లాంట్ కట్టిస్తాను అని మల్లయగూడెంసర్పంచ్‌చెపుతున్నారు. ఉన్నత అధికారులు పట్టించుకొని సమస్యను పరిష్కారం చేయాలనీ కోరుతున్నారు.

# ఘనంగా జూ.ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరిజిల్లా తాడేపల్లిగూడెం స్థానిక శేషు మహల్ థియేటర్లో ఎన్టీఆర్ ఫ్యాన్స్ స్టేట్ కన్వీనర్ చావాకుల సురేష్ ఆధ్వర్యంలో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీడీపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గొర్రెల శ్రీధర్,ఎగ్గిన నాగబాబు పాల్గొన్నారు, అభిమానుల మధ్య ఏర్పాటు చేసిన కేక్ ని కట్ చేసివేడుకలను ప్రారంభించిన గొర్రెల శ్రీధర్,ఎగ్గిన నాగబాబు, అనంతరం గతంలో ఎన్టీఆర్ సినిమాకు బ్యానర్ కడుతూ ప్రమాదశాతవస్తు చనిపోయిన ఎన్టీఆర్ అభిమాని పండు కుటుంబ సభ్యులకు ఎన్టీఆర్ పంపించిన 2 లక్షల రూపాయలు అందించారు. ముగ్గురు పేద విద్యార్థులకు 25 వేల రూపాయలు చొప్పున ఆర్థికసాయం అందించారు. పేదలకు సహాయం చేయడంలో ఎన్టీఆర్ ముందుంటారని కొనియాడారు.

# స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతను పరిశీలించిన జెసి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** దెందులూరు నియోజకవర్గ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతను జెసి,దెందులూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బి.లావణ్య వేణి సోమవారం పరిశీలించారు. ఏలూరు లోని సర్.సి.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల లో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌ను ఆమె పరిశీలిం చారు. ఈవీఎంల భద్రత అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నా రు. ఈవీఎంలకు ప్రభుత్వం మూడు అంచెల భద్రత కల్పించింద న్నారు తలుపులకు వేసిన తాళాలను, తాళాలకున్న సీళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని చోట్లా సీసీ కెమెరాలు పరిశీలన చేశారు. తనిఖీ అనంతరం సందర్శకుల రిజిష్టర్‌లో ఆమె సంతకం చేశారు. మూడంచెలు గల కేంద్ర పోలీసు బలగాల గార్డును,జిల్లా ఆర్మ్డ్ పోలీసు గార్డు,సివిల్ పోలీసు బందోబస్తులను పరిశీలించారు. ఇక్కడి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అనధికార వ్యక్తులను స్ట్రాంగ్ రూమ్‌లు ఉన్న ప్రాంతంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరాదన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
మంగళవారం
21 మే 2024


# కిడ్స్ వరల్డ్ ప్రారంభం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** చిన్నారులను సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచేందుకు,మెదడుకు పదును పెట్టే ఆటపాటలకు చేరువ చేసేందుకు ఏలూరు నగరంలో 'కిడ్స్ వరల్డ్ ' ప్రారంభమైంది. ఈ కిడ్స్ ప్రపంచం ఏలూరులోని పత్తేబాద గంగా చికెన్ సెంటర్‌కు సమీపంలో ఏర్పాటు చేశారు. ఏలూరు జిల్లా పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ టి గోవిందరాజు సోమవారం ప్రారంభించారు. కిడ్స్ వరల్డ్ అధినేత జి రాఘవ దంపతులు ఆహ్వానితులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జి రాఘవ మాట్లాడుతూ చిన్నారులకు ఆహ్లాదం కలిగించే 15 రకాల ఆటలను తాము ఇక్కడ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తమ 'కిడ్స్ వరల్డ్ ఇండోర్ ప్లే జోన్ అండ్ పార్టీ' సంస్థను భవిష్యత్తులో మరింతగా విస్తరించబోతున్నామని చెప్పారు. చిన్నారులకు బర్తడే పార్టీలు, ఫోటోషూట్లు వంటి అనేక కార్యక్రమాలను తమ రూపొందించినట్లు చెప్పారు.

# ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



**కైకలూరు,మేజర్ న్యూస్ :** సినీ హీరో నందమూరి తారక రామారావు జూనియర్ 41 వ జన్మదినం సందర్భంగా కైకలూరు మండలం తామరకొల్లు గ్రామంలో మదర్ తెరిసా వృద్ధుల సేవ ఆశ్రమంలో యువసేన అధ్యక్షులు వీర బత్తిన సుధా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వృద్ధులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. కలిదిండి మండలం పరసవానిపాలెం లో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బికేయం నాని, కేకే బాబు, మన్నె అశోక్ గజపతిరాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 24 నుండి జూన్ 1 వరకు ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు

## - జిల్లాలో 25 పరీక్షా సెంటర్లు
## - 10,946 మంది విద్యార్థులు



**భీమవరం:** మే 20,2024. జిల్లా కలెక్టరేటు జిల్లా జాయింటు కలెక్టరు ఛాంబరులోసోమవారం ఇంటర్మీడియట్‌సప్లమెంటరీపరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా కమిటీ సభ్యులు, విద్యాశాఖ, రెవిన్యూ, పోలీసు, విద్యుత్తు, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్, ఏపియస్ ఆర్ టిసి, పోస్టల్ తదితర శాఖల అధికారులతో జిల్లా జాయింటు కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 24 నుండి జూన్ 1వ తేదీ వరకు ఇంటర్మీడియేట్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇంటర్‌మొదటి సంవత్సరం ఉ.9.00 గంటల నుంచి మ.12.00 గంటల వరకు,ఇంటర్ రెండవ సంవత్సరం మ.2.30 గంటల నుండి సా.5.30 గంటల వరకు జరుగునని తెలిపారు. జిల్లాలో 25 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, వీటిలో మొదటి, రెండవ సంవత్సరానికి సంబంధించిన మొత్తం 10,946 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. మొదటి సంవత్సరం జనరల్ కింద 8,793 మంది, ఒకేషనల్ కింద 384 మంది, మొత్తం 9,177 మంది విద్యార్థులు హాజరు కానున్నారని ఆలాగే రెండవ సంవత్సరం జనరల్ కింద 1547 మంది,ఒకేషనల్ కింద 222 మంది మొత్తం1769 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. జూన్ 6వ తేదీన ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష, 7వ తేదీన ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షలు జరుగుతాయని ఈ పరీక్షలను ఇంటర్మీడియట్ విద్యార్థులు తప్పనిసరిగా వ్రాయాల్సి ఉంటుందని తెలిపారు. పరీక్షలు జరిగే తేదీలలో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి,పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా కెజిఆర్ యల్ కాలేజీలో కమాండ్ కంట్రోల్ రూమ్ పి.జయరామ్ నెంబరు: 9059583683 ఏర్పాటు చేశామని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, ఇంటర్మీడియట్ ఆర్ఐవో,జిల్లా పరీక్షల కమిటీ కన్వీనరు కె.చంద్ర శేఖరు బాబు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఏ.నాగేశ్వర రావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకట రమణ,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి రూ.25 వేలు వితరణ

## - జూ.ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా రక్త దానం



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** జూనియర్ ఎన్టీఆర్ 41 వ పుట్టినరోజు సందర్భంగా పంచారామ క్షేత్రాలల్లో ఒకటైనటువంటి శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి సన్నిధిలో నందమూరి తారక రామారావు పేరు మీద పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆపద్బాందు బ్లడ్ బ్యాంక్ నందు నందమూరి అభిమానులచే తల సేమియా బాధిత పిల్లలకు రక్తదానం చేయడం జరిగింది, రక్తదానం అనంతరం రక్తదానం చేసిన అభిమానులకు సర్టిఫికెట్స్ అంద చేశారు,అభిమానుల సమక్షంలో ఎన్టీఆర్ పుట్టినరోజు కేకు కటింగ్ తదుపరి ఎన్టీఆర్ సింహాద్రి ట్రస్టు ద్వారా నిరుపేద విద్యార్థికి నందమూరి ఫ్యాన్స్ టౌన్ వైడ్ పాలకొల్లు టీం,అభిమానుల సమక్షంలో 25వేల రూపాయల చెక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షేక్ శిలర్,ప్రధాన కార్యదర్శి గుడాల ప్రసాద్,ట్రెజరర్ పాశర్ల మాధవ్ పాల్గొన్నారు.

# ఏలూరు కాలువలో గుర్రపు డెక్కమట్టి పూడిక తీయాలి



**దెందులూరు,మేజర్ న్యూస్:** ఏలూరు గోదావరి కాలువలో గుర్రపు డెక్క,తూడు,మట్టి పూడిక తీసి కాలువను బాగు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం దెందులూరు మండలంలోని ఉంగ్రాజవరం, కొవ్వలి గ్రామాల వద్ద ఏలూరు గోదావరి కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క, తూడు,మట్టి పూడికను రైతు సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఏలూరు కాలువలో గుర్రపు డెక్క పేరుకుపోవడంతో శివారు ప్రాంత భూములకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. జలవనుల శాఖ అధికారులు ప్రణాళిక లేకుండా వ్యవహరించడం వలన సాగునీరు అందక రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి సున్నా వెంకట్రావు, కొల్లి విజయభాస్కర రెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే డిఎన్ఆర్



**కైకలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఈనెల 8వ తేదీన కిడ్నీ బాధితులకు నూతనంగా సెంటర్ ని ప్రారంభించిన సంగతి విదితమే స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు డయాలసిస్ కేర్ సెంటర్ ని సందర్శించి కిడ్నీ బాధితులను పరామర్శించి వారికి పండ్లు అందించారు. కిడ్నీ రోగి మాట్లాడుతూ గతంలో మేము డయాలసిస్ చేయించుకోవాలంటే ఏలూరు, భీమవరం, విజయవాడ ప్రయాణం చేసి నానా అవస్థలు పడేవారమని అన్నారు. కానీ ఇప్పుడు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే కైకలూరు ప్రభుత్వ హాస్పిటల్లో నందు ఏర్పాటు చేయటం వలన ఖర్చులతో పాటు మా ఇబ్బందులు తీరాయని,మాకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

# గుండెపోటుతో సీనియర్ జర్నలిస్ట్ అశోక్ మృతి





**ఏలూరు,మేజర్‌న్యూస్:** చింతలపూడికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ అశోక్ వర్ధన్ సోమవారం గుండెపోటుతో మృతిచెందారు.ఈ సందర్భంగా ఆయన చింతలపూడి ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు నివళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.10 వేల సహాయాన్ని అందజేశారు.అశోక్ వర్ధన్ మృతికి జిల్లాలోని పలువురు జర్నలిస్టులు సంతాపం తెలిపారు.

# విద్యుత్ పంపిణి సంస్థ ఆద్వర్యంలో మజ్జిగ చలివేంద్రం



**ఏలూరు,మేజర్ న్యూస్:** విద్యుత్ పంపిణి సంస్థ ఏలూరు సర్కిల్ ఉద్యోగుల ఆద్వర్యంలో మజ్జిగా చలివేంద్రన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని డిఆర్డిఏ పిడి డాక్టర్ ఆర్.విజయరాజ అన్నారు ఏలూరు శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద సోమవారం ఏ పి ఈపీడిసిఎల్ఎస్ ఈ సాల్మన్ రాజుతో కలిసి డి.ఆర్.డి.ఎ పిడి డాక్టర్ ఆర్.విజయరాజు మజ్జిగా చలివేంద్రంలో మజ్జిగను పంపిణి చేశారు. ఈ సందర్భంగా డి ఆర్ డి ఎ పిడి డాక్టర్ ఆర్.విజయ రాజు మాట్లాడుతూ ఇ.పి.డి .సి.ఎల్ ఉద్యోగులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగా చలివేంద్రం ఎండలకు ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈపీడీసీఎల్ ఉద్యోగులు ముందుకు వచ్చి ప్రజలు ఎక్కువగా సంచరించే ఆర్ ఆర్ పేట (మెయిన్ రోడ్డు) శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం వల్ల ఎంతో మందికి దాహార్తి ని తీర్చేందుకు ఎంతగానో దోహద పడుతుందన్నారు.ఈ సందర్భంగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసిన ఈపీడీసీఎల్ ఉద్యోగులనుఆయనఅభినందనందిచారు. ఇ.పి.డి.సి. ఎల్.ఎస్.ఈ సాల్మన్ రాజు మాట్లాడుతూ ఏలూరు సర్కిల్ ఉద్యోగులు బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన మజ్జిగా చలివేంద్రం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ఈపీడీసీఎల్ ఏలూరు సర్కిల్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# 10 సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## - అధికారులకు
## డిఆర్ఓ జె.ఉదయ భాస్కర్ రావు ఆదేశం



**భీమవరం,మేజర్ న్యూస్:** స్థానిక కలెక్టర్ కార్యాలయం డిఆర్ఓ చాంబర్ నందు 10వ తరగతి సప్లమెంటరీ పరీక్షలు నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సోమవారం సమీక్షించారు. ఈ నెల 24వ తేదీ నుండి జూన్ 3వ తేదీ వరకు జరిగే పదో తరగతి సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులును ఆదేశించారు. జిల్లాలో భీమవరం, ఆకివీడు, తాడేపల్లిగూడెం, తణుకు, పెనుగొండ, పాలకొల్లు, నర్సాపురం, అత్తిలి లలో మొత్తం 41 కేంద్రాలలో 8,953 మంది విద్యార్థులు పదోవ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలు సంబంధించి 1,590 మందికి భీమవరం, నరసాపురంలలో ఎనిమిది కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకటరమణ,పదవ తరగతి పరీక్షలు నిర్వహణ ఇంచార్జ్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్.సత్యనారాయణ, జిల్లా విద్యుత్ శాఖ అధికారి పి.అహ్మద్ ఖాన్,ఆర్టీసీ అధికారి సి.గీతావాణి,పోస్టల్ డిపార్ట్మెంట్ ఎల్ పరశురాం, వైద్యశాఖ అధికారి ఏ జె సందాని,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా పోలీసులచే కార్డాన్ సెర్చ్





**భీమవరం,మేజర్ న్యూస్ :**సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా కార్డన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించినట్టు జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల వెల్లడించారు.జిల్లాలో చట్టవ్యతిరేక అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. గ్రామాలలో విద్వేషాలు రెచ్చగొట్టే వారిని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించబొమన్నారు.శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల అణచివేత, దొంగతనాల నివారణ, అసాంఘీక శక్తుల ఏరివేతే కార్డన్ సర్చ్ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.సార్వత్రిక ఎన్నికలు జరిగిన అనంతరం గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్. అజిత ఆదేశాలు ఇచ్చారు. జిల్లాలో సోమవారం వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు గ్రామాల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది కార్డన్ సర్చ్ నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్డన్ సర్చ్ నిర్వహించడం ద్వారా పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం,చోరీసొత్తుఅనుమానంగాఉన్న, రికార్డులు లేని అన్నీ వస్తువులు, వాహనాలు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్ధాలు, మాదక ద్రవ్యాలు వంటి వాటివి గుర్తించి స్వాధీన పరుచుకోవడం జరుగుతుందని తెలియజేశారు.అనంతరం గ్రామస్థులతో సభలు నిర్వహించి ఏటువంటి అల్లర్లు, ఘర్షణలకు పాల్పడవద్దని,వివాదాలకు వెళ్లకుండా శాంతియుతంగా ఉండాలని, అనవసరపు గొడవలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఎన్నికలు తుది ఫలితాలు వచ్చేవరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి నడుచుకోవాలని గ్రామస్తులకు జిల్లా పోలీసులు అవగాహన కల్పించారు.

# మాజీ ప్రిన్సిపాల్ ఏజె ప్రసాద్‌కి ఘన నివాళులు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** అబ్బ దాసరి జగజ్జీవన్ ప్రసాద్ (ఎజె ప్రసాద్) దళిత మేధావని, ఎంతో ఉన్నతమైన చదువులు చదివి ధర్మాజీగూడెం, చింతలపూడి తదితర ప్రాంతాల్లో లెక్చరర్ గా, ప్రిన్సిపాల్ గా పని చేసి దళిత విద్యార్థులను ఎంతో ప్రోత్సహించారని పలువురు పేర్కొన్నారు. సోమవారం స్థానిక వీరమాచనేని ఫంక్షన్ హాల్ లో జరిగిన సంస్మరణ కార్యక్రమంలో పలువురు ప్రసంగించారు.ఆయన మరణం బాధాకరమైనప్పటికీ ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు ఎప్పుడు చిరస్థాయిగా నిలిచి ఉంటాయని, నీతి నిజాయితీకి నిలుటద్దమని నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికె వరప్రసాదరావు అన్నారు. ఆయనకు నివాళులు అర్పించిన వారిలో మున్సిపల్ కో ం ఆప్షన్ సభ్యులు మున్నుల జాన్ గుర్నాథ్,కందుల రమేష్ ప్రముఖ ట్రాన్స్పోర్ట్ అధినేత కంచర్ల జాన్సన్, ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ, విన్ అవర్ నేటివ్స్ అధినేత రెవరెండ్ పి జీవన్ కుమార్, అబ్రహం మాస్టారు, హైకోర్టు న్యాయవాది సుధాకర్, తోటకూర కిషోర్, న్యాయవాది చైతన్య తదితర దళిత నాయకులు పాల్గొన్నారు. న్యాయవాది ఏపీపీ మద్దాల వాసు,ఏలూరు నగరంలోని ప్రముఖులు, పాస్టర్స్ మధ్య జ్ఞాపకార్థ ప్రార్థన సమావేశం లో అనేకమంది నాయకులు ఏజే ప్రసాద్ సేవలను కొనియాడారు.వారిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థుల కోసం వేసవి వినోద శిబిరాలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** వేసవి సెలవుల్లో విద్యార్థులకు వినోదం, విజ్ఞానం అందించడమే లక్ష్యంగా హేలాపురి చిల్డ్రన్స్ క్లబ్ వేసవి వినోద శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఐద్వా జిల్లా అధ్యక్షులు పి హైమావతి, హేలాపురి చిల్డ్రన్స్ క్లబ్ కార్యదర్శి పి దుర్గా ప్రసాద్ లు తెలిపారు. హేలాపురి చిల్డ్రన్స్ క్లబ్ సోమవారం ఉదయం ఏలూరులో జిల్లా గ్రంథాలయం,బాలల గ్రంథాలయం, వంగాయి గూడెం మునిసిపల్ స్కూలు,శనివారపు పేట జంగిల్ బెల్ స్కూల్, గన్ బజార్ అంగన్వాడీ కేంద్రం వద్ద తదితర చోట్ల జరుగుతున్నాయన్నారు. ఆటలు, పాటలు, డాన్స్, చిత్రలేఖనం, మ్యాథమెటిక్స్ లో ట్రిక్స్ , దేశ జాతీయ నాయకుల జీవిత చరిత్రలు తెలియచేయడం.ఆడపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్,కరాటే వంటి అంశాలు నేర్పిస్తున్నట్లు ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో హేలాపురి చిల్డ్రన్స్ క్లబ్ నిర్వాహకులు జి. శారద, ఉష అశ్వినీ, చీమకుర్తి రాజేశ్వరి, యు.దుర్గ, పవన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు వి.ఠాగూర్ రాజా, కె.లెనిన్,ఐద్వా నాయకులు,పి.ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# చిత్రలేఖనంతో చిన్నారుల్లో సృజనాత్మకత



**పెదవేగి,మేజర్ న్యూస్:** చిత్రలేఖనం విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుదలకు దోహదపడుతుందని పెదవేగి శాఖా గ్రంథాలయం గ్రంధపాలకుడు తోట అరుణకుమార్ అన్నారు. పెదవేగిలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 20మందికి పైగా విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని,వివిధ రకాల చిత్రాలను గీసి, ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా గ్రంధ పాలకుడు అరుణ కుమార్ మాట్లాడుతూ చిత్రలేఖనం అనేది విద్యార్థి మేదస్సుకు పదును పెడుతుందన్నారు. వారిలో ఆలోచనాశక్తి పెరుగుదలతో విద్యార్థి మరింత ఉన్నతంగా విద్యాభ్యాసం కొనసాగుతుందని, ప్రతి విద్యార్థి చదువుతోపాటు ఇతర సృజనాత్మకత కార్యక్రమాల్లో పాల్గొనాలని, అదే విద్యార్థి భవిష్యత్తు ఉన్నతంగా నడిపిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# వ్యాయామ గురువులు శ్రీనివాస్ కృషికి ప్రశంసలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియం ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో గురూజీ బురిడీ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. తాను నడుస్తూ పదిమందిని నడిపిస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచిన తమ గురువైన బురిడీ శ్రీనివాస్‌ని ఏఎస్ఆర్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. వ్యాయామ విద్యార్థులు దుస్సాలువాతో,బొకేలతో వారిని సత్కరించారు. ఎంతోమందిని తీర్చిదిద్దిన వ్యాయామ గురువులు శ్రీనివాస్ కృషిని మార్నింగ్ వాకర్స్ సభ్యులు గొంతిన రామకృష్ణ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళా వాకర్స్ అధ్యక్షురాలు అరుణ కుమారి,సప్ప రవికుమార్,పెరుమల్లఉమామహేశ్వరరావు,బీసెట్టి రాంబాబు, ఎరుమల్ల శ్రీనివాస్, చిన్న, నాగరాజు,వరప్రసాద్, రమణ, శంకర్,ప్రసన్న,సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి గోగుల గ్రామానికి జలజీవన్ ద్వారా త్రాగునీరు అందించండి

## - కలెక్టర్‌ని కోరిన చిలుకూరి

**ప్రత్తిపాడు,మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు మండలం బురదకోట పంచాయతీకి చెందిన ఉల్లిగోగుల గ్రామానికి కేంద్ర ప్రభుత్వ పథకం జలజీవన్ మిషన్ ద్వారా మంచినీరు అందించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు చిలుకూరు రామ్‌కుమార్ జిల్లా కలెక్టర్ సమర్పించిన వినతి పత్రంలో కోరారు. సోమవారం ఉదయం 12 గంటలకు బిజెపి జిల్లా పదాధికారులతో కలిసి ఆయన కలెక్టర్‌ను కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు.ఉల్లి గోగుల గ్రామంలో సుమారు 35 కుటుంబాలు గిరిజనులు నివసిస్తున్నారని వారికి తాగునీరు అందుబాటులో లేకపోవడంతో ఊట బావుల్లో ఉన్న మురుగునీరును సేకరించి తాగుతున్నారని దీనివల్ల గిరిజనులు డెంగు మలేరియా వంటి అంటు రోగాలు పాలవుతున్నారని శ్రీ చిలుకూరి ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం జలజీవన్ పథకం ద్వారా మంచినీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన గ్రామంలో కేవలం 35 కుటుంబాలు మాత్రమే ఉన్న కారణంగా జలజీవన్ ను ఆ గ్రామానికి వర్తింప చేయడానికి అధికారులు నిరాకరిస్తున్నారని ఈ నేపథ్యంలో కలెక్టర్ చొరవ తీసుకొని గిరిజనుల కు తాగునీరు అందించి వారు రోగాలబారిన పడకుండా కాపాడాలని చిలుకూరి రామ్ కుమార్ కోరారు. కలెక్టర్‌ను కలిసినవారిలో దాట్ల సూర్యనారాయణరాజు, గట్టి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.